విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్ర

విశాలాంధ్ర-ఏలూరు: ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్ర అని ఏలూరు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొ న్నారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జెసి బి. లావణ్యవేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నిక లకు ముందస్తుగా సెక్టార్ అధికారులను నియమించి వారికి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. ప్రజా స్వామ్యంలో ఎన్నికలు ఎంతో ప్రధానమైనవన్నారు. ప్రతి ఎన్నికలను కొత్తగానే చూడాలని ఏదశలోను ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకూడదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మాట్లాడుతూ సెక్టార్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో సెక్టార్ అధికారుల పాత్ర ముఖ్యమన్నారు. తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లపై పూర్తి అవగాహన కలిగియుండాలన్నారు. తమ పోలింగ్ స్టేషన్ల ను సందర్శించి ఓటర్లకు పోలింగ్ సిబ్బందికి వసతుల విషయంపై లోటుపాట్లు గుర్తించి తెలియజేయాల న్నారు. అనంతరం మాస్టర్ ట్రైనీలు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఆయా అంశాలపై సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డిఓలు, ఎన్ఎస్కె ఖాజావలి, కె.అద్దయ్య, డీఆర్ డీఏ పిడి డా. ఆర్. విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జివివి సత్యనారాయణ, కె. గీతాంజలి, బాబ్జి, నగరపాలక కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, ఏలూరు తహశీల్దార్ బి.సోమశేఖర్, సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు

విశాలాంధ్ర-టి నరసాపురం: రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా వుంటుందని జడ్పీటీసీ సభ్యులు సామంతపూడి బాల సూర్య నారాయణ రాజు అన్నారు. మండలంలోని తిరుమల దేవిపేట, శ్రీరామ వరం, ఏపిగుంట గ్రామాల్లో పర్యటించి మిచాంగ్ తుపానుకు కల్లాలలో తడిచిన ధాన్యాన్ని, నేలకొరిగిన పంటలను నాయకులు, అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వరి,మొక్కజొన్న, పత్తి,వేరు శనగ, పొగాకు పంటలు దెబ్బ తిన్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు. రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దని, తడిచిన, రంగుమారిన, మొలకెత్తిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసి ప్రతి ఒక్క రైతుకి అండగా ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ శ్రీను రాజు, వైసిపి రైతు విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి మధు, తహశీల్దార్ జెవి సుబ్బారావు, వ్యవసాయ అధికారి ఏఓ డి. ముత్యాల రావు, దాకారపు సూరిబాబు, తోట లక్ష్మినారాయణ, రామారావు, వీఆర్వో లు,వ్యవసాయ సహాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

కాల్వకు తాత్కాలిక మరమ్మతులు

విశాలాంధ్ర - లింగపాలెం : గుండేరువాగుపై ఉన్న వంతెనకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. తుఫాను వల్ల వరద ప్రవహించ టంతో ఈ కాల్వపై ఉన్న దెబ్బతిన్న వంతెన నీట మునిగి రాకపోకలు నిలిచిపోయాయి. లింగపాలెం, కామ వరపుకోట మండలాలకు ప్రధానమైన ఈ వంతెన వల్ల రాకపోకలు నిలిచిపోవంతో తాత్కాలిక మరమ్మతులకు ఎమ్మెల్యే ఎలీజా చర్యలు తీసుకుని కాల్వపై ఉన్న వంతెనను గ్రావెల్‌పోయించి రాకపోకలకు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేశారు. ఆశన్నగూడెం సర్పంచ్ పద్మజరాము, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె.రామకృష్ణ మరమ్మతు పనులు దగ్గరుండి చేయించారు. దీనివల్ల రాకపోకలు కొనసాగుతున్నాయి.

రైతులకు న్యాయం చేయాలి: మాజీ ఎంపి మాగంటి

విశాలాంధ్ర-మండవల్లి: తుపాను వల్ల నష్టపోయిన వరి పైర్లను పెరికెగూడెం గ్రామంలో మాజి ఎంపి మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) పరిశీలిం చారు. ఈసందర్బంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో వానలు కురవలేదని కాలువలకు నీటి విడుదల జరగలేదని రైతులు వాపోయారు.పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలని మాగంటి డిమాండ్ చేశారు.రైతులకు టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నేతలు మండలస్ధాయి నాయకులు పాల్గొన్నారు.

లోపూడిలో పల్లెకు పోదాం

విశాలాంధ్ర - ముసునూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహ న్‌రెడ్డి సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు ఇస్తున్నారని జెడ్పీటీసీ డాక్టర్ ప్రతాప్, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన పేర్కొన్నారు. గురువారం మండలంలోని లోపూడి గ్రామంలో ఎంపిపి కొండా దుర్గభవాని, ఎంపిడిఒ జి.రాణి ఆధ్వర్యంలో పల్లెకు -పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించి,గ్రామస్థులకు వివరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా? లేదా?అంటూ తెలుపుతూ మరల జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావాలంటూ గ్రామస్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరం కృష్ణ, వైసీపీ గ్రామ అధ్యక్షులు బి.నరసింహారావు, ఇఓపిఆర్‌డి బసవరాజు అచ్యుత సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మువ్వ స్రవంతి, విఆర్ఒ నవీన్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - లింగపాలెం : తుపాను వల్ల పంటలు దెబ్బతిన్న రైతులు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే ఎలీజా తెలిపారు. లింగపాలెం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే నష్టపోయిన పంటలను పరిశీలించారు. ప్రభుత్వం నష్టపోయిన ప్రతీ ఒక్కరిని ఆదుకుంటుందని అన్నారు. లింగపాలెం, యడవల్లి, మఠంగూడెం, ధర్మాజీగూడెం, కలరాయనగూడెం, కె.గోకవరం తదితర గ్రామాలలో పర్యటించిన ఈయన పంటలు దెబ్బతిన్న రైతులతో మాట్లాడారు. వారికి జరిగిన నష్టాన్ని, కష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి విపత్తు మెట్ట ప్రాంతపు రైతులకు తీవ్ర నష్టం కలుగచేసిందని ఎమ్మెల్యే అన్నారు. జరిగిన నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేయించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని అన్నారు. ఈయనతోపాటు మండల వ్యవసాయాధికారి కోటగిరి మురళీకృష్ణ, తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ, మండలంలో పలు శాఖల అధికారులు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ప్రతి రైతును ఆదుకుంటాం : మంత్రి కారుమూరి

విశాలాంధ్ర- తణుకు : మిచాంగ్ తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను కొనుగోలు చేసి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. గురువారం నియోజకవర్గం లోని తణుకు మండ లం దువ్వ గ్రామం, అత్తిలి మండలం వరిఘెడు, తిరుపతిపురంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా కళ్ళాల్లో ఉన్న ధాన్యం రాశులను మంత్రి కారుమూరి పరిశీలించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయ వద్దని ఆదేశించారు. మిల్లర్లు కూడా రైతులకు సహకరించాలని కోరారు. తుఫాను, అధిక వర్షాలు కారణంగా పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 15 వేల హెక్టార్లు లో పంట నష్టం జరిగిందన్నారు. తుపాను కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఎప్పటి కప్పుడు సమా యత్తం చేసి సహాయక చర్యలు తీసుకోవ డంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు.

యనమదుర్రు డ్రైన్ వరదను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర -భీమవరం: ఎర్ర కాలువ నుండి దిగువకు అధిక నీరు ప్రవహించడంతో అత్తిలి మండలంలో ముంపు గురైన తిరుపతిపురం, వరిగేడు, ఉండి మండలం యండగండి లాకులు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులు , ప్రజలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యర్రకాలువ, యనమదుర్రు పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కారణంగా అధిక నీరు చేరడంతో జిల్లాలోని తాడేపల్లిగూడెం, తణుకు, అత్తిలి, పెంటపాడు, గణపవరం, పాలకోడేరు మండలాలు, భీమవరం పట్టణంలోని కొన్ని గ్రామాలు, వార్డులు పరిధిలో ఉధృతంగా ప్రవహిస్తున్నందున ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం తిరుపతిపురం, వరిగేడు గ్రామాల్లో అధిక నీరు చేరిందన్నారు. ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన పునరావాస కార్యక్రమాలను చేపట్టాలని అధికారులు ఆదేశించారు. యనమదుర్రు డ్రెయిన్ పరి వాహ ప్రాంతంలో ప్రతి కిలో మీటర్‌కు సంబంధిత మండల తహశీల్దార్లు పోలీసు శాఖ సమన్వయంతో ఒక గ్రామ రెవెన్యూ అధికారి, పోలీసు సిబ్బందిని డిప్యూట్ చేసి పర్యవేక్షించుటకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ పర్యటనలో జలవనుల శాఖ ఈ ఈ దక్షిణామూర్తి, డి ఈ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వర్లు, తాడేపల్లిగూడెం ఆర్డీఓ చెన్నయ్య, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతన్నలకు నష్టపరిహారాన్ని అందించాలి

విశాలాంధ్ర-నూజివీడు: మిచౌంగ్ తుపాను ప్రభావంతో రెండు రోజులుగా కురిసిన వర్షాలు, పెనుగాలులకు నూజివీడు నియోజక వర్గాల్లోని పంట నష్ట పోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నూజివీడు నియోజకవర్గం కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌కి సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం బత్తుల వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గ పరిధిలో నూజివీడు, ముసునూరు ,ఆగిరిపల్లి, చాట్రాయిలలో భారీ వర్షాలకు పంట పొలాలు పూర్తిగా వాన నీటిలో మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. తేలుతున్న వరి ఓదెలు కోతకు వచ్చి పనాలు నేల వాలి నీట మునగడంతో రైతుల ఆశలు గల్లంతయ్యాయన్నారు. వైసీపీ ప్రభుత్వానికి యాత్రలపై ఉన్న శ్రద్ధ రైతుల పైన ఏమాత్రం లేదని అన్నం పెట్టే రైతన్నను ఎప్పటికప్పుడు ఏమారుస్తున్నదని విమర్శించారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నష్టపరిహారం ఇవ్వాలని, పంట నష్టపోయిన రైతులకు అంచనా వేసి నష్టపరిహారాన్ని త్వరగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఏలూరు జిల్లా కన్వీనర్ రాయకుల లక్ష్మణరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మిచౌంగ్ తుపాను ధాటికి వర్జీనియా పొగాకు పంటలను నష్టపోయిన రైతులకు బోర్డు అన్నివిధాలా అండగా ఉంటుందని పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ భరోసా కల్పించారు. తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు కొయ్యలగూడెం మండలంలో వర్జీనియా పొగాకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. గురువారం బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ మండలంలోని దిప్పకాయలపాడు,తదితర గ్రామాల్లో పర్యటించి,దెబ్బతిన్న పొగాకు పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈమేరకు ఆయన బాధిత రైతులతో మాట్లాడి,వారి సమస్యలను తెలుసుకున్నారు. తదుపరి కొయ్యలగూడెం పొగాకు వేలం కేంద్రం వద్ద విలేకరులతో మాట్లాడుతూ,తుఫాను వల్ల పొగాకు రైతులకు చాలా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు మండలంలోని 4441 హెక్టార్లలో పంట వేశారని, అందులో దాదాపు 40 శాతం పంటకు నష్టం కలిగినట్లు అంచనా వేశామని, రానున్న రెండు మూడు రోజుల్లో నష్ట శాతం ఇంకొంత మేర తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఎం.ఆదిశేషయ్య,వేలం నిర్వహణాధికారి గ్రేస్ మార్గరేట్,పొగాకు బోర్డు అధ్యక్షులు కాకర్ల వివేకానంద, రైతులు,బోర్డు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT VIJAYAWADA

ACP No. 276 of 2021

Between:
PAVITRA CHIT FUND PVT.LTD. Vijayawada, rep. by It's Foreman & Managing Director Chigurupati Nageswara Rao
- DISPUTANT
AND
T. Rama Krishna Prasad and others
- OPPONENTS

To,
Dasi Manashe, (Opponent No. 3)
Son of Venkata Ratnam,
Resident of D.No. 14-45-19,
Ramireddy Veedhi, Tadepalligudem
West Godavari District.
(Opponents No.3)

Please take notice that the above Claim Petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to you and posted the case to **22-12-2023** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **22-12-2023 at 10-30 A.M.** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Deputy Registrar of Chits, Vijayawada)

A. PRASOON KUMAR, Advocate, D.No.25-104 F2, Sri Chakra Apartment, Yanamalakuduru, Vijayawada-7
Date of Adjournment: 22-12-2023

9, 10 తేదీల్లో ఏఐటీయూసీ
ఏలూరు జిల్లా ప్రథమ మహాసభ

విశాలాంధ్ర-ఏలూరు: ఎన్నో పోరాటాల చరిత్ర కలిగిన ఏఐటియుసి ఏలూరు జిల్లా ప్రథమ మహాసభ ఈ నెల9,10 తేదీల్లో ఏలూరులో జరుగుతున్నా యని ఏఐటియుసి ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక కట్టా సుబ్బారావు తోటలో ఉన్న సర్వీస్ రిజర్వాయర్ వద్ద ఏఐటియుసి ఏలూరు జిల్లా మహాసభ సందర్భంగా ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఏఐటియుసి పతాకాన్ని బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఏఐటియుసి ఏలూరు ఏరియా కార్యదర్శి, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎ.అప్పల రాజు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా బండి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఏ ఐ టి యు సి నాయకత్వంలో భారతదేశ ఉద్యోగ కార్మిక వర్గానికి అనేక హక్కులు రాయితీలను సాధించిపెట్టిందని ఆయన తెలిపారు. కేంద్రంలో గత 9 సంవత్సరాలుగా పాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లను తీసుకొచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా నాయకులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ ఈ నెల9, 10 తేదీలలో ఏలూరులో జరుగుతున్న ఏఐటీయూసీ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు చలసాని వెంకట్రామారావు, రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ పాల్గొంటున్నారని తెలిపారు. ఏ అప్పలరాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం నెలకు రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని, అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ పోరాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డి వెంకటేశ్వరరావు, అప్పారావు, జే రవి, డి దుర్గాప్రసాద్, జె పవన్ కుమార్, జి ప్రసాద్, సిహెచ్ అమర్నాథ్, ఎస్ కోటేశ్వరరావు, డి ప్రసాద్, ఎస్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తుపాను కారణంగా పంట నష్టపోయిన పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండలంలో మంగపతి దేవి పేట గ్రామంలో సిపిఐ నాయకులతో కలిసి ఆయన తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పొగాకు తోటలను గురువారం పరిశీలించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ మీచౌంగ్ తుపాను వలన పొగాకు పంటలు పూర్తిగా పాడైపోయాయని లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేసుకుంటున్నా రైతులకు తుఫాన్ కారణంగా కంటతడి మిగిలిందని ప్రభుత్వం వెంటనే స్పందించి తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట నష్ట పోయిన రైతులను ఆదుకొని వారికి న్యాయం చేయాలని శ్రీనివాసరావు కోరారు. ఈయన వెంట గుదే శ్రీను, శేషారావు ఉన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో పలు గ్రామా లలో పొగాకు, వరి, మిర్చి, వివిధ రకాల కాయకూరల పంటలు పండించే రైతులు తుఫాన్ ప్రభావంతో పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50వేలు నష్టపరిహారం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం రైతులను వెంటనే ఆదుకోవాలని ఆంజనేయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పంట నష్టపోయిన రైతులకు రూ.50వేలు చెల్లించాలి

విశాలాంధ్ర-నరసాపురం: మిచౌంగ్ తుపాను వలన నష్టపోయిన రైతులకు రూ.50 వేలు చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి నెక్కంటి క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో అంత నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ రెవెన్యూ డివిజన్ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మిచౌంగ్ తుపాను వల్ల రైతులు పండించిన పంట పూర్తిగా తడిసిపోయిందన్నారు. పంట నష్టానికి ప్రభుత్వం వెంటనే రూ. 50వేలు నష్ట పరిహారం ఇవ్వాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ప్రభుత్వ మే వాహనాల ద్వారా మిల్లులకు తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆరేటి మృత్యుంజయరావు, రైతుసంఘ నాయకులు కటకంశెట్టి మాణిక్యాలరావు, దొంగ పూర్ణచంద్రరావు, నాగళ్ళ భాస్కర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ సభలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - లింగపాలెం : ఏలూరు జిల్లాలోని స్ఫూర్తిభవన్‌లో ఈనెల 9, 10 తేదీలలో నిర్వహించే ఎఐటియుసి ప్రథమ మహాసభలను విజయ వంతం చేయాలని ఈ శాఖ చింతలపూడి ఏరియా కార్య దర్శి బుచ్చిబాబు పిలుపు నిచ్చారు. రంగాపురంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఈ సభలపై కార్మికులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. స్కీము వర్కర్లు పడుతున్న కష్టాలను ప్రభుత్వానికి వినిపించి సాధించు కోవా ల్సిన బాధ్యత ప్రతీ కార్మికులపై ఉందన్నారు. సమస్యలు సాధన కోసం కలిసికట్టుగా పోరాడ టానికి సిద్ధపడాలని కోరారు.

CHANGE OF NAME

Jaggavarapu Padda kotireddy (old name) S/o Jaggavarapu venkata subhash chandra Bose Reddy Resident of D.No.4-76 Main Road, Errampalli Pin: 534461, A.P., (I have Changed my name as **Jaggavarapu pedda kotireddy** (newname) S/o Jaggavarapu Venkata Subhash Chandhra Bose Reddy Hereafter my name is Known as **Jaggavarapu pedda koti reddy** (new name) S/o Jaggavarapu venkata subhash chandra Bose reddy.

దస్తావేజు పోయినది

యర్రా సుబ్బలక్ష్మి, భర్త : రాధాకృష్ణ, వయస్సు: 45 సం॥రాలు, ఫ్లాట్ నెం.201రు, పూజా టవర్స్, శ్రీరామపురం, భీమవరం మున్సిపల్ ఏరియా, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ అను నేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నాకు చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.5295/2012రు, తేది.08-11-2012 గలది, సదరు లింకు దస్తావేజును ఒక కవరులో పెట్టుకుని ది.10-11-2023 తేదీ నాడు పనిమీద భీమవరం ఒకటవ పట్టణ పరిధిలో ఉన్న హెడ్ పోస్టాఫీసు వద్దకు వచ్చి తిరిగి మా ఇంటికి వెళ్తుండగా సదరు లింకు దస్తావేజు పెట్టి కవరు జారి పడిపోయినది. ఎంతవెదికినను దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో పైన తెలిపి చిరునామాకు అందచేయగలరు.

ఉన్నతి మహిళాశక్తితో సాధికారిత

- ఎస్సి, ఎస్‌టి మహిళల జీవనోపాధికి ఊతం
- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: ఎస్సీ, ఎస్టీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతి-మహిళాశక్తి అనే ప్రత్యేక పథకం ద్వారా వారి జీవనోపాధికి సున్నా వడ్డీకే ఆటో రిక్షాలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లో గురువారం ఉన్నతి-మహిళాశక్తి పథకాన్ని ప్రారంభించి 11 మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఆటోలను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అందజేశారు. అనంతరం సంబంధిత ఆటోలో కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ , జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి ప్రయాణించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల మహిళల జీవనోపాధికి ముఖ్యమంత్రి జగన్ ఉన్నతి మహిళాశక్తి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. మహిళల జీవనోపాధికి ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. ఆటో నడుపుకోవడం ద్వారా రోజూ ఆదాయం పొందివారు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. వెంకటే శ్వర్లు, డిఆర్డిఏ పిడి డాక్టర్ ఆర్. విజయరాజు, ఐసిడిఎస్ పిడి కె.పద్మావతి, ఆర్డిఓ శ్రీహరి, బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, ఎస్సీ కార్పోరేషన్ ఇడి కుమిదినీ సింగ్, మహిళా శక్తి సంఘాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన
రైస్ మిల్లులకు తరలించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మొత్తం యుద్ధప్రాతి పదికన రైస్ మిల్లులకు తరలించాల్సిందేనని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. తుపాను అనంతరం చేపట్టవలసిన చర్యలపై స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా అధికారులతో కలిసి మండల అధికారులు, ప్రత్యేక అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో తుపాను అనంతరం చేపట్టవలసిన పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. అధికారులు రైతుల వద్దకు వెళ్లి వారి సమస్య లను తెలుసుకుని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. కష్టంలో ఉన్న రైతుకు నేను ఉన్నాననే భరోసా కల్పించాలన్నారు. జిల్లాలో ఎక్కడా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముంపునకు గురైన ప్రాంతాలలో వైద్య శిబి రాలు ఏర్పాటుచేయాలని, జిల్లాలోని అన్ని ఆసుపత్రులలోనూ పాము కాటు నివారణకు యాంటీ వీనం మందులు తప్పనిసరిగా అందుబాటులో ఉంచా లన్నారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, డిఆర్ ఓ ఎం. వెంకటేశ్వర్లు, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, రహదారులు, భవనాలు, ట్రాన్స్‌కో సూపరింటెండింగ్ ఇంజినీర్లు శ్రీనివాసరావు, కేదారేశ్వరరావు, సత్యనారాయణ, జాన్ మోషే, సాల్మాన్ రాజు, ప్రభృతులు పాల్గొన్నారు.

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

విశాలాంధ్ర-ముదినేపల్లి : మిచౌంగ్ తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదు కుంటుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. తుపాన్ కారణంగా ముంపుబారిన పడిన పంటను, వరి కుప్పలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తుపాను కారణంగా 550 ఎకరాల్లో పంటకు పూర్తిగా నష్టం వాటిల్లిందన్నారు. ప్రతి కౌలురైతుకు కూడా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. తడిచిన, రంగుమారిన, మొలకెత్తిన ధాన్యాన్ని నిబంధనలు సడలించి కొనుగోలు చేసే విధంగా చూస్తామన్నారు. ఈదశలో రైతులు వ్యవసాయశాఖ సూచించిన విధంగా తగుచర్యలు చేపట్టాలన్నారు. పంటపొలాల సమీపంలో డ్రైన్లు స్తంభిస్తే ఉపాధిహామీ కూలీల ద్వారా క్రమబద్ధీకరించడం జరుగుతుందన్నారు. నీటి ప్రవాహం తగ్గిన తరువాత పంటనష్టం అంచనాలు వేయడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన చెందకుండా ఉండాలని వారికి భరోసానిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, సర్పంచ్ చిన్నం సుగుణబాబు ,ఎంపీటీసీ గుమ్మడి వెంకటేశ్వరరావు, ఏడిఏ జి వెంకటమణి, ఏవో బి. వేణుమాధవ్, విఏఏ, వీఆర్వో నరసింహారావు, నాయకులు లేళ్ల ఆంజనేయులు, ఈడే పూర్ణచంద్ర రావు, దాసరి నాని , జోగి సురేష్, బొయిన అప్పన్న, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఐరన్ మాత్రలు వాడాలి

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆరోగ్యంపై దృష్టి పెట్టి రక్తహీనత లేకుండా ప్రభుత్వం వారు ఇచ్చే ఐరన్ మాత్రలు వాడాలని విద్యార్థులకు రక్తహీనత లేకుండా ఆరోగ్యవంతంగా ఉంటారని గణపవరం పీహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ సంతోష్ నాయుడు, డాక్టర్ పి కిరణ్మయి అన్నారు.గురువారం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామంలోని ఉన్న స్కూల్లో ఐరన్ మాత్రలు విద్యార్థులకు అందజేశారు. గణపవరం బాలికల హైస్కూల్లో 379 మంది విద్యార్థులకు ఐరన్ మాత్రలు వేసిన ఆరోగ్య సిబ్బంది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ ఎం బాల పరమేశ్వరావు, ఉపాధ్యాయులు, సిహెచ్ ఓ జె విల్సన్ బాబు, ఎం ఎల్ హెచ్ పి నున్న పాప, ఏఎన్ఎం ఎం ప్రేమలీల ఆరోగ్య సహాయకులు ఎం ఎస్ యోహన్, నల్లయ్య, కృష్ణ ఆశా కార్యకర్తలు, ఒకేషనల్ శిక్షణ పొందుతున్న నర్సింగ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగింపు

విశాలాంధ్ర - కలిదిండి: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద లాల్వా డ్రైనేజీ లో ఉన్న గుర్రపు డెక్క ను తొలగిస్తు న్నట్లు ఏపీఓ ఆనంద్ బాబు తెలిపారు. గురువారం మండ లంలోని సానా రుద్రవరం, గోపాలపురం, వెంకటాపురం, కలిదిండి గ్రామాల ఆయకట్టు గల లాల్వా డ్రైన్ లో ఉన్న గుర్రపు డెక్క ను జాబ్ కార్డు కలిగిన 1000 మందితో తొలగిస్తున్నామన్నారు. గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ లాల్వా డ్రైనేజీ లో గుర్రపు డెక్క వల్ల మురుగునీరు పారుదలకు ఆటంకంగా ఉండడంతో పంట పొలాలు ముంపునకు గురవుతున్నందున పంట పొలాలు దెబ్బ తినకుండా ఉండేందుకు లాల్వా డ్రైన్ లో ఉన్న గుర్రపు డెక్కను గట్టు పైకి వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయకట్టు ప్రాంతంలోని వరి పంట పొలాలను అధికారులతో కలిసి పరిశీలించారు. తడిసిన ధాన్యం, రంగు మారిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యం కొనుగోలు చేస్తామని ఎవరు అధైర్య పడవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దినతేజ్, అగ్రికల్చర్ గంగాధర్‌రావు, ఏవో కే. విద్యాసాగర్, ఎంపీపీ చందన. ఉమామహేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ పాము. రవికుమార్, గోపాలపురం సర్పంచి అనపర్తి. వడ్డీ కాసులు, వెంకటాపురం పిఏసిఎస్ చైర్మన్ వడ్లాని. పార్థసారథి, మసిముక్కుల. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీరు సరఫరా

విశాలాంధ్ర-పెనుగొండ : పెనుగొండ పట్టణం పరిధిలోని కోడి పందాల దిబ్బలో త్రాగునీటికి సమస్య ఏర్పడడంతో పెనుగొండ గ్రామపంచాయతీ త్రాగునీటి సరఫరాకు ఏర్పాట్లు చేసింది.

రైతాంగానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్ కోరారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షం కారణంగా పొగాకు,వరి,మిర్చి, వేరుశనగ,వివిధ రకాల కూరగాయలు సాగు చేసుకుంటూ పంటలు పండించే రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించాలని నరేష్ కోరారు. బయ్యనగూడెం గ్రామంలో నీట మునిగిన పంటను నరేష్ పరిశీలించారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను, ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలా దేవి పేర్కొన్నారు. రైతులు పండించుకుంటున్న పంట మీచౌంగ్ తుఫాన్ కారణంగా నీట మునిగి పంటలన్ని పాడైపోయాయని రైతులు ఏమి చేయాలో తెలియని అయ్యో మాయ స్థితిలో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపట్టి వరద బాధిత రైతులను ఆదుకుని వారికి నష్టపరిహారం చెల్లించాలని మేఘాలదేవి ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

పొగాకు పంటలను పరిశీలించిన పొగాకు బోర్డు చైర్మన్

విశాలాంధ్ర -జీలుగుమిల్లి : తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పొగాకు తోటలకు ఎకరానికి 50 వేల రూపా యలు రుణాలు ఇవ్వనున్నట్లు కేంద్ర పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ తెలిపారు గురువారం ములగలంపల్లి గ్రామంలో వర్షానికి దెబ్బతిన్న పొగాకు పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా

డుతూ ఏజెన్సీలో పొగాకు పంటలు ఎంతవరకు దెబ్బతిన్నాయో వివరాలు సేకరిం చాలని అన్నారు రైతులను ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు బోర్డు సూచించిన మేరకు మాత్రమే పొగాకు పంటలను వెయ్యాలని అన్నారు పొగాకు పంట పొలంలో నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపించి పొగాకు బోర్డు సి టి ఆర్ ఐ శాస్త్రవేత్తలు సూచన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు ఈయనతోపాటు జంగారెడ్డిగూడెం వేలం కేంద్రం 1 అధ్యక్షులు ఘంటసాల గాంధీ పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం. ఆదిశేషయ్య, రైతులు కరాటం రెడ్డి బాబు శ్రీహరి దాసు తదితర రైతులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : తుపాను వల్ల నష్టపోయిన వరి, మొక్కజొన్న, పొగాకు, పత్తి తదితర పంటలను ప్రభుత్వం అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆదివాసి మహాసేన జాతీయ అధ్యక్షులు హేమంత్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం నాడు జీలుగుమిల్లి ప్రాంతంలో ఉన్న

రైతంగంతో పంటలను పరిశీలించడం జరిగింది. తుఫాన్ వల్ల పంటలన్నీ ముంపు గురైనయని పంటలపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్రమైన ఆవేదన చెందుతున్నారని. తుఫాను కన్నీటి మిగిల్చింది. ఇచ్చిందని అన్నారు. పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకునేలా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వం వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహాసేన నాయకులు వంజం దుర్గారావు, ఎలమర్తి విజయ్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు సిహెచ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు

విశాలాంధ్ర - కైకలూరు: మండలం లోని పందిరిపల్లి గూడేం, వడ్లకూటితిప్ప, పెంచికలమర్రు, గుమ్మళ్ళపాడు, కొట్టాడలో మండల టిడిపి అధ్యక్షులు పెన్మేత్స త్రినాథ్ రాజు,రాష్ట్ర టిడిపి వడ్డీ సాధికారిక కన్వీనర్ క్లస్టర్ భలే ఏసురాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ పర్యవేక్షణలో బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ

కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భముగా మహిళలకు భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ హామీ పత్రాలను అందిచారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెన్మేత్స వెంకటేశ్వరరాజు (వెంకటరాజు-కలిదిండి),రాష్ట్ర టిడిపి వడ్డీ సాధికారిక ఉపాధ్యక్షులు జయమంగళ సుబ్బరాజు,వీరాబత్తిన సుధ, పందిరిపల్లి గూడేం బూత్ కన్వీనర్ ఘంటసాల నాగార్జున, ఘంటసాల బాలాజీ,పెంచికలమర్రు బూత్ కన్వీనర్ జయమంగళ బాలకృష్ణ, వడ్లకూటితిప్ప బూత్ కన్వీనర్ సైదు గాంధీ,సైదు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ముంపునకు గురైన పొలాల సందర్శన

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : స్థానిక రామయ్య చెరువు ఆయకట్టు ప్రాంతంలో ముంపునకు గురైన వరి పంట పొలాలను గురువారం రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి గురునాథ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. రైతులు తమ

గోడును గురునాథరావు వద్ద వెళ్ళబుచ్చారు. అకాల వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ముఖ్యంగా వరి రైతుల పరిస్థితి దయనీయమని, ఒక్క గింజ కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని పూర్తిస్థాయిలో రైతాంగం నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెం మండలంలో సుమారు 12 వేల నుండి 15వేల ఎకరాలు వరి సాగు చేశారని వర్షాలకు ముందు సుమారు 5000 ఎకరాలు పంట చేతికి వచ్చిందని మిగతా పదివేల ఎకరాలు వరి పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తక్షణమే ప్రభుత్వం వీరిని ఆదుకొని పంట నష్టం కింద ఒక్కొక్క రైతుకి సుమారు ఎకరానికి కనీసం రూ.50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తే తప్ప రైతులు కోలుకోలేరని, అరకొర సాయం చేసి రైతులను అవమానపరచొద్దని రైతులు పక్షాన జెట్టి గురునాధరావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు గంగుల ఏసుబాబు, నేదునూరి అప్పారావు, సూర్ల నాగేశ్వరరావు, ఉగ్గం నాగేశ్వరరావు, నేదునూరి శ్రీను, పాకిరం సుబ్బారావు, జీరి ఆంజనేయులు, కొత్తూరు పెంటయ్య. కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు, హీరా హకీమ్, పిండి రాము, వీరవల్లి సోమేశ్వరరావు, మొగలినీడి శ్యామ్, కొల్లి రామ సూరి రెడ్డి, వసంతాటి మంగరాజు, జమీర్, బోసు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు రాష్ట్రంలో అమలు కాకపోవటం శోచనీయం

విశాలాంధ్ర-మండవల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అమలు చేస్తున్న పలు పథకాలు రాష్ట్రంలో అమలు కాకపోవటం శోచనీయమని కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షులు కీర్తి వెంకటరాం ప్రసాద్ అన్నారు.మిచౌంగ్ తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరి పైర్లను గురువారం బిజెపి నాయకులు పరిశీలించారు.ఈసందర్భంగా కీర్తి ప్రసాద్ మాట్లాడుతూ పంటల భీమా పథకాన్ని

ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసి ఉంటే రైతులకు తుపాను నష్ట పరిహారం అందేదన్నారు.వానలు ఆగి రెండు రోజులు గడిచినా అధికారులెవ్వరు రైతుల వద్దకు రాలేదని విమర్శించారు.రైతులను ఆదుకోవాల్సిన భాద్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని కీర్తి ప్రసాద్ డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండి దివాకర్ , తానంకి నాగసాయి, చెన్నంశెట్టి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విరివిగా సేవా కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ దాకారపు కృష్ణ తెలిపారు. గురువారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలకు

రోటరీ క్లబ్ ద్వారా పది ఫ్యాన్లు , 30 ట్యూబ్ లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా దాకారపు కృష్ణ మాట్లాడుతూ గురుకులంలో ఫ్యాన్లు , లైట్ల అవసరం ఉందని తమ దృష్టికి రావడంతోనే జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ అధ్యక్షులు రొంగల దేవి ప్రసాద్, చార్టర్ సభ్యులు చామర్తి శ్రీరాములు, ఎస్ఆర్ఎంటి. సూర్యనారాయణరెడ్డి ఆర్థిక సహకారంతో వారి అవసరాన్ని తీర్చామన్నారు. అనంతరం కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులకు దాకారపు కృష్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ భవిరిశెట్టి తిలక్, మాజీ సెక్రటరీ ఉడా రామ్ గోపాల్, సభ్యులు కుమ్ముకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దువ్వ వయ్యేరును పరిశీలించిన కారుమూరి

విశాలాంధ్ర- తణుకు : తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఎర్ర కాలువకు వరద నీరు పెరగడంతో నియోజక వర్గంలోని తణుకు మండలం దువ్వ వయ్యేరుకు వరద పరిస్థితిని గురువారం మంత్రి కారుమూరి పరిశీంచారు. వరద కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. అక్కడ నివశిస్తున్న నిర్వాసితులను వెంటనే కాళీ చేయించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ ఏలూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) తెలిపారు. ఆయన

గురువారం మండలంలో కన్నాపురం, దిప్పకాయలపాడు, గ్రామాలలో పార్టీ నాయకులతో కలిసి తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి, పొగాకు, పంటలను పరిశీలించారు. అనంతరం కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణారావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ కారణంగా వివిధ పంటలను సాగు చేసుకుంటున్నా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన రైతులను ఆదుకొని నష్టపరిహారాన్ని చెల్లించాలని, రైతులకు ఇచ్చిన రుణాలు రీ షెడ్యూల్ చేయాలని అన్నారు. రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరల చంద్రబాబు నాయుడు కొన సాగుతారని ఆయన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పారేపల్లి నరేష్, పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బోరగం శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి,పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు పాల్గొన్నారు.

డల్హౌసీ ట్రెక్కింగ్‌కు యూత్ హాస్టల్స్ సభ్యులు

విశాలాంధ్ర -భీమవరం: సముద్ర మట్టానికి 8,000 అడుగుల ఎత్తులో హిమాలయాలకు పశ్చిమ ప్రాంతములో ఉన్న డల్హౌసీ స్నో ట్రెక్కింగ్ - కం - ట్రెనింగ్ ఎక్సపెడిషన్ -2023-24 పేరున నిర్వహించే సాహసోపేతమైన యాత్రలో పాల్గొనే అరుదైన అవకాశం భీమవరం యూనిట్ కు

లభించిందని యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా యూనిట్ చైర్మన్ ప్రొఫెసర్ మట్లపూడి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించే స్నో ట్రెక్కింగ్‌కు భీమవరం యూనిట్ గురువారం తరలి వెళ్లింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ డల్హౌసీ హిమాలయ పర్వత పాణువులలోప్రకృతి అత్యంత సుందరమైన, రమణీయమైన ప్రదేశాలలో ఒకటి గా ప్రపంచ ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రదేశమని, డల్హౌసీ "హిల్ స్టేషన్" సముద్ర మట్టానికి 1970 మీ. ఎత్తులో ఉంటుందనిఅందమైన దేవదారు వృక్షాలు, పచ్చిక మైదానాలు, మంచుతో కప్పబడిన పర్వత శిఖరాలు, పురాతన మఠాలు, మెరిసే సరస్సులు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయనుటలో సందేహము లేదని ఆయన వివరించారు. ట్రెక్కింగ్ కు జానపాటి మధుసూదనరావు, కటికిరెడ్డి వెంకటరత్నం, భాస్కరపెద్దిరాజు, వోలేటి లక్ష్మణరావు, స్వామి, ఉదయ భాస్కర్,పల్లాలరాజు, దుర్గా ప్రసాద్ శ్యామసుందరరాజు,లక్ష్మీపతి రాజు తదితరులు వెళ్లారు.

అన్నదాతలను నిండా ముంచిన తుపాను

విశాలాంధ్ర - చాగల్లు : తుఫాను బీభత్సం సృష్టించింది గురువారం నాటికి మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి చాగల్లు మండలంలోని పలు గ్రామాలు చెరువు లను తలపించడంతో రైతులు నిలువునా ముని గారు. వరి పంటలతో పాటు గా

కూరగాయలు, అరటీ తోటలు ముంపునకు గురయ్యాయి. మార్కొండపాడు, మల్లవరం ,చాగల్లు, నందిగంపాడు, బ్రాహ్మణగూడెం, చంద్రవరంలో అరటీ 100 హెక్టార్లు, కూరగాయల పంటలు 5 హెక్టార్లలో నష్టం వాటిల్లిందని, 143 మంది రైతులకు నష్టం వాటిల్లి నట్లు అధికారులు తెలిపారు.

కెఏఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - అనపర్తి : రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో జరిగిన రిలయన్స్ క్విజ్ పోటీల్లో అనపర్తి కెఏఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటినట్లు ప్రధానోపాధ్యాయురాలు కర్రి సుజాత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వందకు పైగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న క్విజ్ పోటీల్లో కె ఏ ఆర్ ఉన్నత

పాఠశాలకు చెందిన సాత్విక్, జస్వంత్ టీం పైన చేరుకుని నాలుగు స్థానం సాధించారని చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం చేతుల మీదుగా సైకిల్ తన బహుమతిగా అందజేయడం జరిగిందని సుజాత తెలిపారు. విద్యార్థులను ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు.

వైసీపీ నుండి టీడీపీలోకి

విశాలాంధ్ర - అనపర్తి : కుతుకులూరుకు చెందిన వైసిపి నాయకులు, బూత్ ఇన్‌చార్జి గుడిమెట్ల అచ్చిరెడ్డి టీడీపీలో చేరారు. గురువారం రామవరంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రామచంద్రా రెడ్డి, శివారెడ్డి, సతీష్ రెడ్డి, శివ తదితరులు ఉన్నారు.

రావులపాలెం మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు కర్రి లక్ష్మి వెంకట నాగాదేవి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. వివిధ

శాఖల అధికారులు ప్రగతి నివేదికలు సభకు తెలియజేశారు. మండల పరిషత్ అధ్యక్షులు మాట్లాడుచూ అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన వారికి, పంట నష్టం ఇప్పించుటకు అధికారులు కృషి చేయాలని, పంట చేలలో వర్షపు నీరు బయటికి పోయేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కేతరాజుపల్లి గ్రామంలో డ్వాక్రా సమస్యను పరిష్కరించవలసినదిగా జెడ్పీ టీసీ సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు తెలిపారు. అధిక వర్షాలవల్ల పంట నష్ట పోయిన పంట పొలాలలో పర్యటించి శాసన సభ్యులు చిర్ల జగ్గి రెడ్డి పర్యటించి అధికారులకు సూచనలు ఇచ్చారని నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. వైస్ ఎంపిపి గన్నవరపు వెంకటరావు, బి. ప్రసాద్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. రాజేంద్ర ప్రసాద్, ఇన్‌చార్జి తహశీల్దార్ బి. మృత్యుం జయరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం : పలువురిపై కేసు నమోదు

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు మండలంకాపవరం శివారు గోవర్ధనగిరి మెట్ట సమీపంలో హర్ష టీ హబ్ ఎదురుగా జాతీయ రహ దారిపై విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ పౌరసఫరాల అధికారి , కొవ్వూరు నిర్వహించిన

తనిఖిలలో జంగారెడ్డిగూడెం నుండి కాకినాడ వెళ్తున్న లారీలో అక్రమంగా తరలిస్తున్న 12000 కేజీల రేషన్ బియ్యంను పట్టుకుని సీజ్ చేసి నిడదవోలు ఎం.ఎల్ ఎస్ గోదాముకు తరలించారు. కొవ్వూరు రూరల్ పోలీసు స్టేషంలో కొవ్వూరు మండల డిప్యూటీ తహశీల్దార్ గోలుగూరి బాపిరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. సరుకు యజమాని తొండపు శ్రీనివాసరెడ్డి, జంగారెడ్డిగూడెం లారీ యజమాని మహంకాళి శ్రీనివాసరావులపై కేసు నమోదు చేశారు.

మాజీ ఎమ్మెల్యేకు పితృ వియోగం : పలువురు పరామర్శ

విశాలాంధ్ర - సీతానగరం: రాజానగరం నియోజకవర్గ మాజీ టిడిపి ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తండ్రి రామచంద్ర రావు గారు స్వర్గస్థులు కావడంతో పలువురు టిడిపి నాయకులు పరామర్శిం చారు. గురువారం

టిడిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ కె.ఎస్. జవహర్ , టిడిపి రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి కలిసి పెందుర్తి వెంకటేష్, కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పారు. మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వారిని పరామర్శించారు.

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు చాగల్లు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

విశాలాంధ్ర - చాగల్లు : ఇటీవల ఏలూరు పోలీస్ స్కూలు లో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ హ్యాండ్ బాల్ సెలక్షన్లలో చాగల్లు విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఐదుగురు ఎంపికయ్యారు అని పిడి జె. విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎంపికైన వారు జి. జాహ్నవి, ఆర్. నవ్య, కే జ్ఞానేశ్వరి, ఎస్. బేగం, టి.ప్రసన్న, వి. అభిరామ్ ఎంపికయ్యారు . వీరిని పాఠశాల హెచ్ఎం వీర్రాజు, ఎంఈఓ వి. ఖాదర్ బాబు, ఉపాధ్యాయ సిబ్బంది, పేరెంట్స్ కమిటీ సభ్యులు గోపాలకృష్ణ, భగవాన్, పీఈటీలు ముని, ప్రేమ్ అభినందించారు త్వరలో జరగబోయే (తెనాలిలో) రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని హెచ్ఎం వీర్రాజు తెలిపారు.

ఆత్రేయపురం మండలంలో ఆడుదాం-ఆంధ్ర

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయములో మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించిన ఆడుదాం-ఆంధ్ర సమావేశానికి

ఎంపిడిఓ నాతి బుజ్జి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ముదునూరి రామరాజు ఆప్కాస్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్, కనుమూరి శ్రీనివాసరాజు, ఇఓ (పిఆర్ & ఆర్‌డి) డి శ్రీనివాస్, మండల పరిషత్ పరిపాలానాదికారి టివి సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గ్రామ సచివాలయ సిబ్బందికి టోర్నమెంట్ క్రీడా సామాగ్రి మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ, ఎంపిడిఓ నాతి బుజ్జి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ముదునూరి రామరాజు, ఆప్కాస్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్, కనుమూరి శ్రీనివాసరాజు, వారి చేతుల మీదుగా అందచేసారు.

దెబ్బతిన్న పంటలు

విశాలాంధ్ర-దేవరపల్లి: మిచాంగ్ తుపాను వల్ల దేవరపల్లి మండలంలో అరటి, మిరప, పొగాకు తోటలు నేలవాలి వర్షం నీరు పంటపై ప్రవహించడంతో పంటలు దెబ్బతిన్నాయి వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి చేతికి వచ్చిన పంట తుఫాను వల్ల భారీ నష్టం

వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వరి పొలాలు పంట కోయకుండానే వర్షం నీటిలో మునిగిపోయాయన్నారు. వేలాది ఎకరాల్లో పొగాకు తోటలు దెబ్బతిన్నాయని, వాటికి కూడా సహాయం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

తుఫానుకు నష్టపోయిన పంటలను వరి పొలాలను పొగాకు తోటలను ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి, గోపాలపురం టిడిపి ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు, జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి డి. సువర్ణ రాజు, వైకాపా, టిడిపి, జనసేన నాయకులు పంట పొలాలను పరిశీలించి రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

విశాలాంధ్ర గోపాలపురం : తుఫాను కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఎవరు కూడా అధైర్య పడద్దని శాసనసభ్యులు తలారి వెంకట్రావు తెలిపారు. ఇటీవల తుపాను వల్ల నష్టపోయిన గ్రామాలలో గురువారం ఆయన

పర్యటించి రైతులతో మమేకమై వాళ్లకి జరిగిన నష్టాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో సుమారుగా 800 హెక్టార్లో వరి, 600 హెక్టార్లలో పొగాకు, 8 హెక్టార్లలో మొక్కజొన్న,4 హెక్టార్లలో వేరుశనగ 6 హెక్టార్లలో ప్రత్తి పంటలు నీటమునగడం, పడిపోవడం గుర్తించామన్నారు. ప్రాథమిక నివేదికను ఉన్నతాధికారు లకు పంపినట్లుగా మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొవ్వాడ కాలువ ఎగువ నుండి వచ్చే వరద నీరు కారణంగా మండలం లోని చిట్యాల వెంకటాయపాలెం చెరుకుమిల్లి గ్రామాలలో ప్రతి ఏటా పంట మునిగి నష్టం వాటిల్లుతుందని, ఏటా సుమారు రెండు కోట్ల రూపాయలు రైతులకు పంట నష్టపరిహారం చెల్లిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ కాకులపాటి లలిత, ఇన్‌చార్జి తహసిల్దారు కృష్ణ, ముచ్చిక రవి, ఎండపల్లి శేఖర్ బాబు, పీతల ప్రసాద్ బాబు రైతులు పాల్గొన్నారు.

బాధితులకు తక్షణమే పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-గోపాలపురం : తుపాను వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకుని ఎకరానికి 20,000 రూపాయలు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని గోపాలపురం నియోజక వర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి సువర్ణరాజు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని బీమోలు గ్రామంలో తుఫాను కారణంగా పంట నష్టం

వాటిల్లిన రైతుల నీట మునిగిన వరి పొగాకు పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతుల బాధలు తెలుసుకుని,ప్రభుత్వం తరఫున రైతులకి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మిల్లర్ల వలన రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు తగిన పరిష్కారం చూపించి,లోప భూయిష్టమైన ధాన్యం కొనుగోలు విధానాన్ని సరి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం పసల్ బీమా పథకం ప్రీమియం చెల్లంచక పోవటం వలన,కేంద్రం నుంచి రైతులకి రావాల్సిన భీమా సహాయం రాలేదు,కాబట్టి ప్రభుత్వమే తక్షణ చర్యగా నష్టపోయిన రైతులకి ఎకరాకు 20000 చెల్లించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ జనసేన అధ్యక్షులు గంద్రోతు ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు దాకవరపు.అప్పారావు, ప్రగడ రాంబాబు,గణపతి ,రామ్ లీలా, వీర మహిళ శాంతి, రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన, తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - కరప : నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుని రైతుల వద్దనున్న ప్రతి గింజను కొనాలని రాష్ట్ర బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు పేర్కొన్నారు. గురువారం కరప మండలం యండమూరి గ్రామంలో

తుఫాన్ కారణంగా నీట మునిగి కుళ్లిపోయిన వరి పొలాలను కాకినాడ రూరల్ బిజెపి కన్వీనర్ లీలావతి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో నీట మునిగిన వరిచేలు రోజులు వ్యవధిలో ఉండిపోవడం వలన సమస్య తీవ్రంగా ఉందని ఆయన పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కన్వీనర్ సంఘం అధ్యక్షులు ఎం రాజశేఖర్ బృందం కరప వేములవాడ వలసపల్ల నడకుదురు పెనుగుదురు తదితర గ్రామాలలో పర్యటించి, రైతులకు నష్ట పరిహారం అందించాలని తెలిపారు. తడిసిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలని అన్నారు.

ధాన్యం రాసుల పరిశీలన

విశాలాంధ్ర - పెద్దాపురం : తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని కాండ్రకోట, కట్టమూరు గ్రామాల్లో తుఫాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలు, ధాన్యం రాసులను గురువారం డిఎల్డీఓ కెఎన్‌వి

ప్రసాద్, జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, వ్యవసాయ శాఖ ఏఓ సంజయ్ కుమార్, తహసిల్దార్ వి జితేంద్ర, ఎంపీడీఓ అశోక్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ విపత్తుల సమయంలో రైతాంగాన్ని, ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతాంగానికి కల్గిన నష్టాన్ని గుర్తించి పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ, సహకారాలును సద్వినియోగం చేసుకోవాలని దొరబాబు అన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో పంటలను పరిశీలించి రైతులను పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వ్యవసాయ సలహ మండలి సభ్యులు యినకొండ వీర విష్ణుచక్రం. ఏలేటి అనంతలక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే వీర్రాఘవరావు, నల్లల గోవిందు, పెంటా విజయ్ కుమార్, గంటా రామస్వామి, జోకా గంగారావు, జాగు వీరభద్రరావు, గవరసాని రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో టొయోటా కిర్లోస్కర్ మోటర్ చర్యలు

విశాలాంధ్ర-రాజమండ్రి: తమ కస్టమర్-సెంట్రిక్ విధానానికి అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్ (కేటీఎం) చెన్నై, ఆంధ్రప్రదేశ్‌లోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో (నెల్లూరు, తిరుపతి, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, గుంటూరు) ప్రభావితమైన వినియోగదారుల కోసం ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. టీకేఎం డీలర్ భాగస్వాములతో కలిసి ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్‌లను ఏర్పాటు చేసింది. అవసరమైన కస్టమర్‌లకు తక్షణ సహాయం అందించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసింది. అదనంగా, టొయోటా సుషో ఇన్సూరెన్స్ బ్రోకర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వరద పరిస్థితులలో తమ వాహన నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మార్గదర్శకాలకు సంబంధించి వినియోగదారులకు అవసరమైన సమాచారాన్ని తెలియజేయడంలో చురుకుగా పాల్గొంటోంది.

కాంగ్రెస్ విజయోత్సవం

విశాలాంధ్ర - తాళ్ళపూడి: తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొడమంచిలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఫీ ఉల్లా బేగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కలిసి ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీకి 25 నుంచి 30 సీట్లు వరకే పరిమితం అయ్యాయని ప్రస్తుతం 65 సీట్లు గెలుచుకోవడం ఆనందదాయకంగా ఉందని ఈ విజయం రేవంత్ రెడ్డికి సొంతమని అన్నారు. తెలంగాణలో కొంతమంది స్వార్థపరులు ఆయనను ముఖ్యమంత్రి కాకుండా చేయాలని కుట్రపన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అత్యున్నత స్థానానికి చేర్చిన ఆయనకే ఈ పదవి దక్కడం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విజయ డంకా మోగించి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని కొడమంచిలి చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ పుల్లారావు, చాగల్లు మండల ప్రెసిడెంట్ మట్టా సుబ్బారావు, చాగల్లు గ్రామ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గెల్లా భాస్కర్, కొక్కిరిపాటి బుల్లి స్వామి, ఐనం సుబ్రహ్మణ్యం, దేవరపల్లి రవి, ఎస్.కె. అలీ బ్రదర్స్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే ధ్యేయంగా వైసీపీ పాలన

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : సంక్షేమ పథకాలే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పాలన అందిస్తుందని మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్ తెలిపారు. గురువారం ఉప్పాడ సచివాలయం 2లో ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ జగన్ ప్రభుత్వం ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాల సుదర్శన్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అందుగుడంలో ముందు ఉంటుందని అన్నారు. 2024లో మళ్లీ జగన్ ప్రభుత్వం రావడం తధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పత్రాలను అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరీ జాన్, ఎంపీటీసీ రాంబాబు, బుజ్జి, ఇనుమూర్తి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.